LEAP
LEARNING EXCELLENCE IN ANDHRA PRADESH

समग्र शिक्षा
Samagra Shiksha
సమగ్ర శిక్ష

Mission
March 2027

మన భవిష్యత్తు మన లక్ష్యం
100% విజయం!

# Mission March

# SSC 2027

(A LEAP towards 100% Success)



**Action Plan** **PHASE-I**

13th July to
30th November-2026

*One Goal...*
*One Team...*
*100% Success!*

**Subject: BIOLOGICAL SCIENCE**

## OUR COMMITMENT FOR EXCELLENCE

| FOCUSED LEARNING | SMART PLANNING | STRONG SUPPORT | REGULAR ASSESSMENT |
|---|---|---|---|
| Strengthening concepts through regular practice and revision. | Structured study plan, clear goals and consistent progress. | Guidance from teachers, mentors and parents at every step. | Frequent tests and feedback to track performance and improve continuously. |

*Dream Big...*
*Work Smart...*
*Achieve 100%!*

TOGETHER, WE WILL MAKE
EVERY STUDENT A SUCCESS STORY!

# ప్రస్థావన

**ప్రియమైన విద్యార్థిని-విద్యార్థులారా, తల్లిదండ్రులారా, ఉపాధ్యాయులారా !**

2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం నుండే 10 తరగతి విద్యార్థులకు జూలై 13 నుండి నవంబర్ 30 వరకు (4 pm - 5 pm) మీ యొక్క తరగతి గది సన్నద్ధతకు ప్రోత్సాహకంగా పబ్లిక్ పరీక్షల కోణంలో ముఖ్యమైన ప్రశ్నలనిధిని అందుబాటులోకి తేవడం జరిగింది. దానితోపాటు తేదీలవారీగా, సబ్జెక్ట్‌లవారీగా లఘుపరీక్షలతో కూడిన ప్రశ్నాపత్రాలతో కూడి Mission March SSC-2027 Action Plan Phase-Iను రూపొందించడం జరిగింది. దీని ద్వారా ఆయా సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలవారీగా పబ్లిక్ పరీక్షలో ప్రశ్నలు అడిగేవిధానంపై అవగాహన కల్పించవచ్చు.

ఈ ప్రశ్నలనిధిని కేవలం ప్రశ్నల సంకలనంగా కాకుండా, ప్రతి విద్యార్థి తమ సామర్థ్యస్థాయికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవడానికి వీలుగా ఒక అవగాహన అభ్యాస సాధనంగా రూపొందించాం.

**మార్గదర్శకాలు :**

1. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ ప్రణాళిక / షెడ్యూల్ / ప్రశ్నలనిధి / స్లిప్ టెస్టులు, మరియు ప్రణాళికలో పేర్కొన్న ఇతర కార్యక్రమాలను ఎలాంటి మార్పు లేకుండా ఖచ్చితంగా పాటించాలి.
2. ఉపాధ్యాయులు, లెవల్-1కి సిద్ధంగా చేసిన ప్రశ్నలు అందరు విద్యార్థులు ముఖ్యముగా C & D గ్రేడ్ విద్యార్థులు వారితోపాటు A & B గ్రేడ్ విద్యార్థులు నేర్చుకోవడం / అభ్యసించడం జరిగేలా చూడాలి. లెవల్-2కి సిద్ధం చేసిన ప్రశ్నలకు A & B విద్యార్థులు అభ్యసించేలా చూడాలి. C & D గ్రేడ్ విద్యార్థులు కూడా లెవల్-1 ప్రశ్నలను అభ్యసించిన తరువాత సామర్థ్యాలను బట్టి లెవల్-1 (Rising Stars) మరియు లెవల్-2 (Shining Stars) విద్యార్థుల కోసం రూపొందించిన ప్రశ్నల నిధి, సబ్జెక్టును బట్టి 10 నుండి 15 మెడల్ స్లిప్ టెస్టుల సాఫ్ట్ కాపీలు LEAP యాప్ మరియు bse.ap.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
4. ప్రతి పాఠ్యాంశంపై బ్లూప్రింట్‌కు అనుగుణంగా లఘు ప్రశ్నాపత్రాలు సాధన కోసం ఇవ్వబడ్డాయి. వీటిని ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో సాధన చేయించి రాసే విధంగా చూడడం లేదా సిలబస్ ఆధారంగా మీరే లెవల్-1 (Rising Stars), లెవల్-2 (Shining Stars) కి విడివిడిగా ప్రశ్నాపత్రాలలాను తయారుచేసుకుని పరీక్షలు నిర్వహించుకోవచ్చు. ఆ స్వేచ్ఛను ఉపాధ్యాయులకు ఇవ్వబడినదని గమనించగలరు.
5. ఉపాధ్యాయులు ఈ ప్రణాళికను బోధనలో ఒక మార్గదర్శిగా ఉపయోగించుకొని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ మార్గనిర్దేశనం చేయగలరు.
6. ఈ క్వశ్చన్‌బ్యాంక్ ద్వారా సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని మేము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.
7. ఈ పుస్తకంలోని ప్రశ్నలు 2027 పబ్లిక్ పరీక్షలలో వస్తాయని ఎవరూ నిర్ధారించడం లేదు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సమాయత్తమవడానికి మరియు ఉత్తమ ఫలితాలు సాధించే క్రమములో ప్రశ్నలనిధి / లఘు ప్రశ్నాపత్రాలు సహాయకారిగా ఖచ్చితంగా ఉపయోగపడగలదని తెలియజేస్తున్నాము.

**శుభాకాంక్షలతో ...**

**బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్**
**పాఠశాల విద్యాశాఖ**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

# INDEX

## BIOLOGICAL SCIENCE


| | |
|---|---|
| **Schedule** | **3** |
| **Question Bank** | **4-29** |
| **Slip Tests** | **31-57** |

# SCHEDULE

## Mission March SSC-2027 Action Plan Phase-I

### SCHEDULE for BIOLOGICAL SCIENCE

| Slip Test | Date | Day | SYLLABUS |
|---|---|---|---|
| 1 | 23-07-2026 | Thursday | Upto Topic 1.3 |
| | The day before FA1 | | Chapter 1Life Processes |
| 2 | 13-08-2026 | Thursday | 1.4 Transportation 1.5 Excretion |
| 3 | 27-08-2026 | Thursday | 2.1 Animals - Nervous System Structure of Neuron Brain Reflex Arc |
| 4 | 10-09-2026 | Thursday | 3.1 Do Organisms Create Exact Copies of Themselves 3.2 Modes of Reproduction Used by Single Organism |
| 5 | 24-09-2026 | Thursday | 3.3 Sexual Reproduction |
| | The day before FA 2 | | Chapters 2 & 3 |
| 6 | 22-10-2026 | Thursday | Preparation of Diagrams |
| 7 | 05-11-2026 | Thursday | Experiments, Comparision type Questions |
| | The Day Before S.A. -1 | | Revision of SA-1 syllabus |

# QUESTION BANK

# BIOLOGICAL SCIENCE - QUESTION BANK
# MISSION MARCH SSC-2027 ACTION PLAN PHASE-I

## 5. LIFE PROCESSES

Marks : 18(4)

**8 Marks Questions :**

**LEVEL-1 : RISING STAR**

1. Describe the procedure of the experiment to prove that chlorophyll is essential for Photosynthesis.
2. Describe the procedure of the experiment that proves that carbon dioxide is necessary for Photosynthesis.
3. Describe the procedure followed in your laboratory to test the action of saliva on starch.

**4 Marks Questions :**

4. Draw a neat labelled diagram of the human digestive system ?
5. Write the differences between the respiration processes takes place in the presence of oxygen and in the absence of oxygen.
6. How do you compare the major blood vessels in their structure and function ?
7. What Suggestions would you give to your elders to prevent heart problems ?
8. What are the components of the transport system in human beings ? What are their functions ?
9. Differentiate Xylem and Phloem.
10. What measures do you take to keep your kidneys healthy.
11. Draw a neat labelled diagram of the human excretory system.

**2 Marks Questions :**

12. Describe necessary conditions for autotrophic nutrition using an equation and what are it’s end by-products?
13. What will happen if mucus is not secreted in stomach ?
14. What is fermentation? Where do we use this process ?
15. Design slogans on Say no to tobacco.
16. A student belives that arteries have no specific need to have thick walls. Do you support his perception ? Why ? Why not ?
17. What is hypertension? How is it caused?
18. A person's BP is written as 120/80. What does it indicate?

# 5. జీవక్రియలు

Marks : 18(4)

## LEVEL-1 : RISING STAR

### 8 Marks Questions :

1. కిరణజన్య సంయోగక్రియలో పత్రహరితం అవసరమని నిరూపించే ప్రయోగ విధానాన్ని వివరించండి.
2. కిరణజన్య సంయోగక్రియకు కార్బన్‌డైఆక్సైడ్ అవసరమని నిరూపించే ప్రయోగ విధానాన్ని వివరించండి.
3. లాలాజలం పిండిపదార్థంపై చూపే చర్యను పరీక్షించడానికి మీ ప్రయోగశాలలో అనుసరించిన ప్రయోగ విధానాన్ని వివరించండి.

### 4 Marks Questions :

4. మానవ జీర్ణవ్యవస్థ చక్కని పటం గీచి భాగములను గుర్తించండి.
5. ఆక్సిజన్ సమక్షంలో జరిగే శ్వాసక్రియ మరియు ఆక్సిజన్ లేనప్పుడు జరిగే శ్వాసక్రియల మధ్య భేదాలను వ్రాయండి.
6. ప్రధాన రక్తనాళాలను వాటి నిర్మాణం మరియు విధుల ఆధారంగా ఎలా పోల్చగలరు?
7. హృదయ సంబంధిత వ్యాధుల నివారణ కోసం మీ పెద్దలకు మీరు ఏ సూచనలు ఇస్తారు?
8. మానవ ప్రసరణ వ్యవస్థలో అంశాలు ఏవి? వాటి విధులేవి?
9. దారువు మరియు పోషక కణజాలల మధ్య తేడాలను వ్రాయండి.
10. మీ మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండేందుకు మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?
11. మానవ విసర్జన వ్యవస్థ యొక్క చక్కని పటము గీచి, భాగములను గుర్తించండి.

### 2 Marks Questions :

12. సమీకరణం సహాయంతో స్వయంపోషణ జరగడానికి అవసరమైన పరిస్థితులు ఏమిటో వివరించండి ? దాని అంత్య ఉత్పత్తులు ఏమిటి?
13. జీర్ణాశయంలో మ్యూకస్ స్రవించకపోతే ఏమవుతుంది?
14. కిణ్వనం అంటే ఏమిటి? ఈ ప్రక్రియను ఎక్కడ ఉపయోగిస్తారు?
15. "పొగాకు వాడకానికి కాదు అని చెప్పండి" అనే అంశంపై రెండు నినాదాలను రూపొందించండి.
16. ఒక విద్యార్థి ధమనులకు మందమైన గోడలు ఉండటం అత్యవసరం కాదు అన్న భావనను కలిగి ఉన్నాడు. అతని భావనను మీరు ఎలా సమర్థిస్తారు? ఎందుకు ? ఎందుకు కాదు ?
17. అధిక రక్తపీడనం అంటే ఏమిటి ? ఇది ఎలా కలుగుతుంది?
18. ఒక వ్యక్తి రక్తపోటు 120/80 అని నమోదు చేశారు. అది ఏమి సూచిస్తుంది?

**1 Marks Questions :**

19. In which part of the alimentary canal the digestion of carbohydrates completed?
20. Expand ATP.
21. Identify P, Q, R & S.
    Nostrils → P → Pharynx → Q → Trachea → R → Bronchioles → S.
22. Name the apparatus that measures BP.
23. What is the function of X shown in the picture ?




24. Name the units represented in the picture. What is their function?



25. Name the apparatus in the picture.




26. Which type of circulation is shown in the picture?



27.
    Kidney → ? → Urinary bladder → Urethra
28. ADP+ $PO_4$ → ATP In which life process does it occur ?
29. Write a slogan on organ donation.

## 1 Marks Questions :

19. ఆహార నాళంలోని ఏ భాగంలో కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ పూర్తవుతుంది?

20. ATP ని విస్తరించండి.

21. P, Q, R మరియు Sలను గుర్తించండి.

నాశికా రంధ్రాలు → <u>P</u> → గ్రసని → <u>Q</u> → వాయునాళం → <u>R</u> → శ్వాసనాళికలు → <u>S</u>

22. రక్తపీడనమును (BP)ను కొలిచే పరికరం పేరు ఏమిటి?

23. పటంలో చూపిన X నిర్మాణాల పని ఏమిటి?




24. పటంలో చూపిన ప్రమాణాలు ఏమిటి? వాటి పని ఏమిటి?



25. చిత్రంలో చూపిన పరికరం పేరు ఏమిటి?




26. చిత్రంలో చూపిన రక్త ప్రసరణ రకం ఏది?



27. మూత్రపిండం → ? → మూత్రాశయం → ప్రసేకం

28. $ADP + PO_4 \rightarrow ATP$ ఏ జీవన క్రియలో ఇది జరుగుతుంది?

29. అవయవ దానం పై ఒక నినాదాన్ని వ్రాయండి.

## LEVEL-2 : SHINING STAR

### 8 Marks Questions :

1. Differentiate Autotrophic and Heterotrophic Nutrition.
2. Which gas is more in the air that we breathe out when compared with the air that we breathe in? Write the procedure of the experiment to prove your answer.
3. Describe the experiment that proves Fermentation.
4. Describe the internal structure of the human heart.

### 4 Marks Questions :

5. "The design of the lungs supports the gaseous exchange well", A student commented. Do you agree with the statement? Why?
6. **Student 1:** Gaseous exchange takes place in the lungs.
   **Student 2:** Gaseous exchange occurs both in the lungs and in the tissues. Who is correct? How do you support them?
7. Draw a neat labelled diagram of a nephron.
8. 

| Type of nutrition | Examples |
|---|---|
| Autotrophic nutrition | Plants, Algae |
| Saprophytic nutrition | Bread moulds, yeast and mushrooms |
| Parasitic nutrition | Cuscuta, ticks, lice and leeches |
| Holozoic nutrition | Amoeba, Paramecium, Human beings |

   A) Which type of nutrition is seen in human beings?
   B) In which type of nutrition photosynthesis is seen?
   C) Name the parasitic plant.
   D) Give an example of a saprophyte.
9. How is urine concentrated?

### 2 Marks Questions :

10. What will happen if salivary glands do not secrete saliva?
11. What will happen if the small intestine is shorter, like the oesophagus?
12. What will happen if cartilage rings do not surround the trachea?
13. What is lymph? What is its role in transportation?
14. What are the conditions for the possible water reabsorption in the nephron?
15. What will happen if urine is not concentrated in Nephrons?

### 1 Mark Questions :

16. After eating a spicy meal, a person experiences a burning sensation in the stomach. They drink a baking soda solution, burp, and feel relieved. Explain what happened in the stomach.
17. A student thinks that respiration in the body is only aerobic. During an experiment, the student observes that muscles produce lactic acid during vigorous exercise. What should the student conclude?
   A) Muscles stop respiring during exercise.
   B) Oxygen is not needed for any Respiration.
   C) Muscles can switch to anaerobic respiration when oxygen is insufficient.
   D) Lactic acid is produced only during aerobic respiration.
18. A farmer uses an electric pump to circulate water throughout his field. Blood is circulated by the heart in our body. How do you compare the functioning of the heart with that of an electric pump?
19. Heavy rainfall is observed in regions where dense forests are present. How do you " relate the phenomenon of Transpiration to the heavy rainfall?

## LEVEL-2 : SHINING STAR

### 8 Marks Questions :

1. స్వయంపోషణ మరియు పరపోషణల మధ్య తేడాలను వ్రాయండి.
2. మనం పీల్చే గాలితో పోల్చితే, మనం బయటకు వదిలే గాలిలో ఏ వాయువు ఎక్కువగా ఉంటుంది? మీ సమాధానాన్ని నిరూపించే ప్రయోగ విధానాన్ని వ్రాయండి.
3. కిణ్వనమును నిరూపించు ప్రయోగ విధానమును వివరించండి.
4. మానవ గుండె యొక్క అంతర్గత నిర్మాణాన్ని వివరించండి.

### 4 Marks Questions :

5. "ఊపిరితిత్తుల నిర్మాణం వాయువుల మార్పిడికి ఎంతో అనుకూలంగా ఉంటుంది" అని ఒక విద్యార్థి వ్యాఖ్యానించాడు. మీరు ఈ వ్యాఖ్యతో ఏకీభవిస్తారా? ఎందుకు?
6. విద్యార్థి 1: వాయువుల మార్పిడి ఊపిరితిత్తులలో జరుగుతుంది.
   విద్యార్థి 2: వాయువుల మార్పిడి ఊపిరితిత్తులలోనే కాకుండా శరీర కణజాలాలలో కూడా జరుగుతుంది.
   వీరిలో ఎవరు సరైనవారు? వారిని మీరు ఎలా సమర్థిస్తారు ?
7. నెఫ్రాన్ పటం గీచి, భాగములను గుర్తించండి.
8.

| పోషణ రకం | ఉదాహరణలు |
|---|---|
| స్వయం పోషణ | మొక్కలు, ఆల్గే |
| పూతికాహార పోషణ | బ్రెడ్‌మోల్డ్, ఈస్ట్, పుట్టగొడుగులు |
| పరాన్నజీవనం | కస్కుటా, నల్లులు, పేలు, జలగ |
| జాంతవ భక్షణ | అమీబా, పారమీషియం, మానవులు |

   A) మానవులలో ఏ రకమైన పోషణ కనిపిస్తుంది?
   B) ఏ రకమైన పోషణలో కిరణజన్య సంయోగ క్రియ జరుగుతుంది?
   C) పరాన్నజీవి మొక్క పేరును తెలపండి.
   D) పూతికాహారికి ఉదాహరణ ఇవ్వండి.
9. మూత్రం ఏ విధంగా గాఢత పరచబడుతుంది?

### 2 Marks Questions :

10. లాలాజల గ్రంథులు లాలాజలం స్రవించకపోతే ఏమవుతుంది ?
11. చిన్న ప్రేగు, ఆహార వాహిక వలె చిన్నగా ఉంటే ఏమవుతుంది ?
12. వాయునాళం చుట్టూ మృదులాస్థి తో కూడిన ఉంగరాలు లేకపోతే ఏమవుతుంది ?
13. శోషరసం అంటే ఏమిటి? ప్రసరణ లో దాని పాత్ర ఏమిటి?
14. నెఫ్రాన్‌లో నీటి పునఃశోషణ జరగడానికి అవసరమైన పరిస్థితులు ఏమిటి ?
15. నెఫ్రాన్‌లలో మూత్రం గాఢత చెందకపోతే ఏమవుతుంది ?

### 1 Marks Questions :

16. మసాలా ఎక్కువగా ఉన్న ఆహారం తిన్న తర్వాత ఒక వ్యక్తికి కడుపులో మంట ఏర్పడింది. అతను బేకింగ్ సోడా ద్రావణం తాగాడు. అనంతరం తేన్పులు వచ్చి ఉపశమనం పొందాడు. అతని జీర్ణాశయంలో జరిగినది ఏమిటో వివరించండి.
17. ఒక విద్యార్థి శరీరంలో జరిగే శ్వాసక్రియ అంతా వాయు శ్వాసక్రియ ద్వారానే జరుగుతుందని భావించాడు. కానీ తీవ్రమైన వ్యాయామ సమయంలో కండరాలు లాక్టిక్ ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తున్నాయని గమనించాడు. దీనివల్ల అతను ఏమి నిర్ధారణ చేయాలి?
   A) వ్యాయామ సమయంలో కండరాలు శ్వాసక్రియను నిలిపివేస్తాయి.
   B) ఏ రకమైన శ్వాసక్రియకూ ఆక్సిజన్ అవసరం లేదు.
   C) ఆక్సిజన్ తగినంత లేనప్పుడు కండరాలు అవాయు శ్వాసక్రియకు మారగలవు.
   D) లాక్టిక్ ఆమ్లం కేవలం వాయు శ్వాసక్రియలో మాత్రమే ఉత్పత్తి అవుతుంది.
18. ఒక రైతు తన పొలం అంతటా నీటిని ప్రసరింపజేయడానికి ఎలక్ట్రిక్ పంప్‌ను ఉపయోగిస్తాడు. మన శరీరంలో రక్తాన్ని గుండె ప్రసరింపజేస్తుంది. హృదయం పనితీరును ఎలక్ట్రిక్ పంప్‌తో ఎలా పోల్చుతావు?
19. దట్టమైన అడవులు ఉన్న ప్రాంతాలలో అధిక వర్షపాతం కనిపిస్తుంది. భాష్పోత్సేకం మరియు అధిక వర్షపాతం మధ్య ఉన్న సంబంధాన్ని మీరు ఎలా వివరిస్తారు?

# 6. CONTROL AND COORDINATION

Marks : 6(8)

## LEVEL-1 : RISING STAR

**8 Marks Questions :**

1. Describe the procedure you followed to prove phototropism in plants.
2. Differentiate stimulus and response.
3. Describe the structure of a neuron and explain its function. How is its structure suitable for the transmission of information ?
4. Compare and contrast nervous and hormonal coordination mechanisms in animals ?

**4 Marks Questions :**

5. Draw a neat labelled diagram of 'Neuron'?
6. Study the given information and answer the following questions.

| TROPIC MOVEMENTS | STIMULUS |
|---|---|
| Phototropism | Light |
| Thigmotropism | Touch |
| Chemotropism | Chemical |
| Hydrotropism | Water |
| Geotropism | Gravitation |

A) Name the movement that occurs in plants towards light?

B) Which plant part shows positive phototropic activity?

C) Tendrils grow towards the support. Which type of tropism is this?

D) Roots grow towards water resources. Which type of tropism is this?

7. What precautions do you suggest to prevent goiter disease ?
8. Study the given information and answer the following questions.

| Part of Brain | Function |
|---|---|
| 1. Fore brain | Thinking, memory movement of voluntary muscles, sense of seeing hearing, smell, hunger etc. |
| 2. Mid brain | Simple reflexes like change in the size of the pupil |
| 3. Medulla Oblongata | Involuntary actions including blood pressure, salivation and vomitting. |
| 4. Cerebellum | Precision of voluntary actions and maintaining the posture and balance of the body. |

# 6. నియంత్రణ మరియు సమన్వయం

Marks : 6(8)

## LEVEL-1 : RISING STAR

**8 Marks Questions :**

1. మొక్కలలో కాంతి అనువర్తనాన్ని నిరూపించడానికి మీరు అనుసరించిన ప్రయోగ విధానాన్ని వివరించండి.
2. ఉద్దీపన మరియు ప్రతిస్పందనల మధ్య గల తేడాలు ఏమిటి?
3. నాడీకణం యొక్క నిర్మాణాన్ని మరియు దాని పనితీరును వివరించండి. సమాచార ప్రసారానికి దాని నిర్మాణం ఎలా అనుకూలంగా ఉంటుంది?
4. జంతువులలో జరిగే నాడీ మరియు హార్మోన్ల సమన్వయ విధానాలను పోల్చుతూ వాటి మధ్య గల తేడాలను రాయండి.

**4 Marks Questions :**

5. 'నాడీకణం' యొక్క పటాన్ని గీచి, భాగాలను గుర్తించండి.
6. ఇచ్చిన సమాచారాన్ని చదివి, క్రింద ప్రశ్నలకు సమాధానాలు రాయండి

| అనువర్తన చలనాలు | ఉద్దీపన |
|---|---|
| కాంతి అనువర్తనం | కాంతి |
| స్పర్శ అనువర్తనం | స్పర్శ |
| రసాయన అనువర్తనం | రసాయనం |
| జలానువర్తనం | నీరు |
| గురుత్వానువర్తనం | గురుత్వాకర్షణ |

A) మొక్కలలో కాంతి వైపు జరిగే చలనాన్ని ఏమంటారు?

B) మొక్కలోని ఏ భాగం ధనాత్మక కాంతి అనువర్తనాన్ని ప్రదర్శిస్తుంది?

C) నులితీగలు ఆధారం వైపు పెరుగుతాయి. ఇది ఏ రకమైన అనువర్తనం ?

D) వేర్లు నీటి వనరుల వైపు పెరుగుతాయి. ఇది ఏ రకమైన అనువర్తనం ?

7. గాయిటర్ వ్యాధి రాకుండా ఉండటానికి మీరు ఎలాంటి జాగ్రత్తలు సూచిస్తారు?
8. ఇచ్చిన సమాచారాన్ని చదివి, క్రింద ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| మెదడు భాగం | విధి |
|---|---|
| 1. ముందు మెదడు | ఆలోచన, జ్ఞాపకశక్తి, నియంత్రిత కండరాల కదలికలు, చూడటం, వినటం, వాసన, ఆకలి మొదలగునవి. |
| 2. మధ్య మెదడు | కనుపాప యొక్క పరిమాణంలో మార్పు రావటం వంటి సరళ అసంకల్పిత ప్రతీకార చర్యలు |
| 3. మజ్జాముఖం | రక్తపీడనం, లాలాజలం స్రవించుట మరియు వాంతులవడం వంటి అనియంత్రిత చర్యలు. |
| 4. అనుమస్తిష్కం | నియంత్రిత చర్యల యొక్క ఖచ్చితత్వాన్ని, శరీర భంగిమను, శరీర సమతాస్థితిని కాపాడుతుంది. |

A) Which part of the brain helps in the identification of a vehicle coming in opposite direction?

B) Which part of the brain controls the salivation?

C) What is the function of mid brain?

D) Name the part of the brain helps us to walk on a narrow wall.

9. Observe the given pictures and answer the following questions.





(A) Name the gland that is located near the brain.

(B) What is the location of the Adrenal gland.

(C) Testes are the sex organs as well as the endocrine gland in male. Which gland is present in the females is corresponding to the testes in males ?

(D) Which gland acts as both exocrine and endocrine?

10. Study the given information and answer the following questions.

| S.No | PLANT HORMONE | FUNCTION |
|---|---|---|
| 1. | Auxin | Helps the cell to grow longer,Phototropism |
| 2. | Gibberellins | Helps in growth of the stem |
| 3. | Cytokinins | Promote cell division |
| 4. | Abscisic acid | Inhibits growth, wilting of leaves |

A) Name the hormone that helps in Phototropism?

B) Which hormone involves in shedding of leaves?

C) What is the function of Gibberellins?

D) Which hormone works against action of gibberellins ?

11. How do the nervous and harmonal mechanisms transmit information in animal body?

A) ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తించడంలో మెదడులోని ఏ భాగం సహాయపడుతుంది?

B) లాలాజల ఉత్పత్తిని మెదడులోని ఏ భాగం నియంత్రిస్తుంది?

C) మధ్య మెదడు యొక్క విధి ఏమిటి?

D) సన్నని గోడపై నడవడానికి సహాయపడే మెదడులోని భాగం పేరు ఏమిటి?

9. ఇచ్చిన పటములను గమనించి, క్రింద ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.





(A) మెదడుకు దగ్గరగా ఉన్న గ్రంధి పేరును తెలపండి.

(B) అధివృక్క గ్రంధి ఎక్కడ ఉంటుంది?

(C) మగవారిలో ముష్కాలు లైంగిక అవయవాలుగా మరియు వినాళగ్రంధిగా పనిచేస్తాయి. ముష్కాలకు బదులుగా ఆడవారిలో ఉండే గ్రంధి ఏది?

(D) వినాళ మరియు నాళ గ్రంధిగా రెండింటిలా పనిచేసే గ్రంధి ఏది?

10. ఇచ్చిన సమాచారాన్ని చదివి, క్రింద ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

| వ.సంఖ్య | మొక్కల హార్మోన్ | విధి / పని |
|---|---|---|
| 1. | ఆక్సిన్ | కణాలు పొడవుగా పెరగడానికి సహాయపడుతుంది, కాంతి అనువర్తనం |
| 2. | జిబ్బరెల్లిన్స్ | కాండం పెరగడానికి సహాయపడుతుంది |
| 3. | సైటోకైనిన్స్ | కణ విభజనను ప్రోత్సహిస్తుంది |
| 4. | అబ్సిసిక్ ఆమ్లం | పెరుగుదలను నిరోధిస్తుంది, పత్రాలు వాడిపోవడం |

(A) కాంతి అనువర్తనం లో సహాయపడే హార్మోన్ పేరు తెలపండి?

(B) ఆకులు రాలిపోవడంలో ఏ హార్మోన్ పాల్గొంటుంది?

(C) జిబ్బరెల్లిన్స్ యొక్క విధి ఏమిటి?

(D) జిబ్బరెల్లిన్స్ పనితీరుకు వ్యతిరేకంగా పనిచేసే హార్మోన్ ఏది ?

11. జంతువుల శరీరంలో సమాచారాన్ని ప్రసారం చేయడానికి నాడీ వ్యవస్థ మరియు హార్మోన్ల వ్యవస్థ ఎలా పనిచేస్తాయి?

**2 Marks Questions :**

12. What measures do you suggest to a patient suffering from diabetes to regulate blood sugar levels?
13. What is the difference between a receptor and an effector?
14. If you visit a doctor, what doubts you would like to clarify about the Pancreas ?
15. What will be the consequences if iodine is deficient in our daily food for a long time?
16. What is synapse? Mention its function.

**1 Marks Questions :**

17. A driver takes a shortcut instead of the usual route during an emergency. How is this similar in case of reflex arcs?
18. Which tropic movement is found in the tendrils of a plant ?
19. Name the three parts of the brain.
20. Name the hormone responsible for phototropism in plants .
21. Which part of the brain controls riding a bicycle ?
22. Name the disease that occurs due to lack of iodine in our daily food .
23. Give an example of a hormone that inhibits the plant growth.
24. What are the major functions of medulla oblongata ?
25. What are the major functions of cerebrum ?
26. Identify the hormone responsible for phototropism

    A) Gibberellins B) Auxin C) Cytokinin D) ABA

## LEVEL-2 : SHINING STAR

**8 Marks Questions :**

1. How does chemical coordination occur in plants?
2. How is the brain protected? Explain its structure briefly ?“

**4 Marks Questions :**

3. Diabetes is a chronic disease what measures do you suggest to control blood sugar levels?
4. What is the difference between a reflex action and walking?
5. Draw a neat labelled diagram of brain.

**2 Marks Questions :**

6. What is a feedback mechanism ? How does it regulate the concentration of hormones in the blood?
7. Why Can’t we taste the food properly when we suffer from cold ?
8. What are the various components of the reflex arc ?
9. Write the function of the following hormones?

    a) Insulin b) Adrenalin.
10. Suggest two precautions to maintain a healthy nervous system for proper body coordination?“

**1 Mark Questions :**

11. What are receptors ?
12. What will happen if all the functions of the human body controlled by brain ?
13. Which part of the brain regulates the hunger and thirst ?

**2 Marks Questions :**

12. మధుమేహం (డయాబెటిస్)తో బాధపడుతున్న రోగికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి మీరు ఎటువంటి చర్యలను సూచిస్తారు?
13. గ్రాహకం మరియు నిర్వాహక అంగము మధ్య తేడా ఏమిటి ?
14. మీరు డాక్టర్‌ను సందర్శిస్తే క్లోమం గురించి ఎటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాలనుకుంటున్నారు?
15. మన దైనందిన ఆహారంలో చాలా కాలం పాటు అయోడిన్ లోపిస్తే కలిగే పరిణామాలు ఏమిటి?
16. సినాప్స్ (నాడీసంధి) అంటే ఏమిటి? దాని విధిని పేర్కొనండి?

**1 Mark Questions :**

17. అత్యవసర పరిస్థితి లో ఒక డ్రైవర్ మామూలు దారి కాక, అడ్డదారిని ఎంచుకున్నాడు. ఇది ప్రతీకార చర్యాచాపం తో ఏ విధం గా పోలి ఉన్నది?
18. నులి తీగలలో ఎటువంటి అనువర్తన చలనం కనిపిస్తుంది?
19. మెదడు యొక్క మూడు ముఖ్య భాగాల పేర్లను తెలపండి.
20. మొక్కలలో కాంతి అనువర్తన చలనానికి కారణమయ్యే హార్మోన్ పేరు ఏమిటి?
21. సైకిల్ తొక్కడంలో మెదడులోని ఏ భాగం సహాయపడుతుంది ?
22. మన దైనందిన ఆహారంలో అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధి పేరు తెలపండి.
23. మొక్కల పెరుగుదలను నిరోధించే హార్మోన్‌కు ఒక ఉదాహరణ ఇవ్వండి.
24. మజ్జాముఖం యొక్క ముఖ్యమైన విధులు ఏమిటి?
25. మస్తిష్కం యొక్క ముఖ్య విధులు ఏమిటి?
26. కాంతి అనువర్తనంకు కారణమయ్యే హార్మోన్‌ను గుర్తించండి.

    A) జిబ్బరెల్లిన్స్  B) ఆక్సిన్  C) సైటోకైనిన్  D) ABA

## LEVEL-2 : SHINING STAR

**8 Marks Questions :**

1. మొక్కలలో రసాయన సమన్వయం ఎలా జరుగుతుంది?
2. మెదడు ఎలా రక్షించబడుతుంది? దాని నిర్మాణాన్ని క్లుప్తంగా వివరించండి.

**4 Marks Questions :**

3. మధుమేహం అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి మీరు ఎలాంటి చర్యలను సూచిస్తారు?
4. ప్రతీకార చర్య చాపము మరియు నడక మధ్య భేదాలను రాయుము
5. మెదడు యొక్క పటాన్ని గీచి భాగాలను గుర్తించండి.

**2 Marks Questions :**

6. ఫీడ్‌బ్యాక్ మెకానిజం (ప్రతిచర్య విధానం)అంటే ఏమిటి? ఇది రక్తంలో హార్మోన్ల గాఢతను ఎలా నియంత్రిస్తుంది?
7. మనం జలుబుతో బాధపడుతున్నప్పుడు ఆహారం యొక్క రుచిని సరిగ్గా ఎందుకు తెలుసుకోలేము ?
8. ప్రతీకార చర్యాచాపంలోని అంశాలేవి?
9. క్రింది హార్మోన్ల విధులను రాయండి?

    a) ఇన్సులిన్  b) అడ్రినలిన్
10. సరైన శారీరక సమన్వయం కోసం ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడానికి రెండు జాగ్రత్తలను సూచించండి?

**1 Marks Questions :**

11. గ్రాహకాలు అంటే ఏమిటి?
12. మానవ శరీరంలోని అన్ని విధులు మెదడు ద్వారానే నియంత్రించబడితే ఏమవుతుంది?
13. ఆకలిని మరియు దప్పికని నియంత్రించే మెదడులోని భాగం ఏది?

## 7. HOW DO ORGANISMS REPRODUCE ?

Marks : 10(4)

### LEVEL-1 : RISING STAR

**8 Marks Questions :**

1. Describe the process you followed to observe the spores in Rhizopus.
2. Explain an activity to observe asexual reproduction in Yeast in your school laboratory.
3. What are the different types of contraceptive methods? Explain
4. Describe different modes of asexual reproductions in organisms with suitable examples.

**4 Marks Questions :**

5. Draw a neat labeled diagram of the Female Reproductive System.
6. Draw a neat labeled diagram of Longitudinal Section of flower.
7. Draw a neat labeled diagram of the Male Reproductive System.
8. Draw a neat labeled diagram of fertilisation in a flower.
9. Give some suggestions to your friends regarding reproductive health awareness?
10. What precautions do you follow to avoid Sexually transmitted diseases?
11. If you have chance to meet a gynecologist what doubts will you express to know more about female reproductive system?
12. Write some slogans to create awareness on prevention of female foeticide.
13. Write some slogans on HIV/AIDS to aware people.

**2 Marks Questions :**

14. Some plants produce new plants through asexual reproduction. But most of the plants prefer sexual reproduction. What are the advantages of sexual reproduction over asexual reproduction?
15. Explain the process of budding in Hydra.
16. What changes do you find in boys and girls at puberty?
17. Give examples of unisexual and bisexual flowers.
18. What is the role of the seminal vesicles and the prostate gland in man?
19. If a women is using a copper-T will help in protecting her from sexually transmitted diseases. Explain.

**1 Mark Questions :**

20. Expand DNA
21. What is the full form of AIDS ?
22. What is the full form of HIV
23. Which of the following is not an unisexual flower?

    a) Papaya b)Mustard c)Watermelon d) Bottle gourd
24. Which of the following is not a bisexual flower?

# 7. జీవులు ప్రత్యుత్పత్తి ఎలా జరుపుతాయి ?

Marks : 10(4)

## LEVEL-1 : RISING STAR

### 8 Marks Questions :

1. రైజోపస్‌లో సిద్ధబీజాలను గమనించడానికి మీరు అనుసరించిన ప్రక్రియను వివరించండి.
2. మీ పాఠశాల ప్రయోగశాలలో ఈస్ట్‌లో అలైంగిక ప్రత్యుత్పత్తిని గమనించడానికి మీరు చేసిన కృత్యాన్ని వివరించండి.
3. వివిధ రకాల గర్భనిరోధక పద్ధతులు ఏవి? వివరించండి.
4. జీవులలో జరిగే వివిధ రకాల అలైంగిక ప్రత్యుత్పత్తి విధానాలను తగిన ఉదాహరణలతో వివరించండి.

### 4 Marks Questions :

5. స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ యొక్క పటం గీచి భాగాలు గుర్తించండి.
6. పుష్పం యొక్క నిలువు కోత యొక్క చక్కని పటం గీచి భాగాలు గుర్తించండి.
7. పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ యొక్క పటం గీచి భాగాలు గుర్తించండి.
8. పుష్పంలో ఫలదీకరణం యొక్క పటం గీచి భాగాలు గుర్తించండి.
9. ప్రత్యుత్పత్తి ఆరోగ్య అవగాహన విషయంలో మీ స్నేహితులకు ఏ యే సూచనలు ఇస్తారు?
10. లైంగికంగా సంక్రమించే వ్యాధులను నివారించడానికి మీరు ఏ జాగ్రత్తలు పాటిస్తారు?
11. మీకు ఒక గైనకాలజిస్ట్‌ను కలిసే అవకాశం వస్తే, స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ గురించి మరింత తెలుసుకోవడానికి మీరు ఏ సందేహాలను వ్యక్తపరుస్తారు?
12. ఆడ శిశు భ్రూణహత్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి కొన్ని నినాదాలు రాయండి.
13. హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి కొన్ని నినాదాలు రాయండి.

### 2 Marks Questions :

14. కొన్ని మొక్కలు అలైంగిక ప్రత్యుత్పత్తిలో క్రొత్త మొక్కలను ఉత్పత్తి చేయగలవు. కానీ అధిక మొత్తంలో మొక్కలు లైంగిక ప్రత్యుత్పత్తిని ప్రదర్శిస్తాయి. అలైంగిక ప్రత్యుత్పత్తితో పోలిస్తే లైంగిక ప్రత్యుత్పత్తివలన కలిగే ప్రయోజనాలు ఏమిటి ?
15. హైడ్రాలో మొగ్గ తొడగడాన్ని వివరించండి.
16. కౌమారదశలో అబ్బాయిలు, అమ్మాయిలలో మీరు ఎలాంటి మార్పులను గమనిస్తారు?
17. ఏకలింగ మరియు ద్విలింగ పుష్పాలకు ఉదాహరణలు ఇవ్వండి.
18. మానవునిలో శుక్రాశయాలు మరియు ప్రోస్టేట్ గ్రంథి యొక్క పాత్ర ఏమిటి?
19. ఒక మహిళ కాపర్-టిని ఉపయోగిస్తే, అది ఆమెను లైంగికంగా సంక్రమించే వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుందా? వివరించండి.

### 1 Mark Questions :

20. DNA ను విస్తరించండి.
21. AIDS యొక్క పూర్తి రూపం ఏమిటి?
22. HIV యొక్క పూర్తి రూపం ఏమిటి?
23. కింది వానిలో ఏకలింగ పుష్పం కానిది

    a) బొప్పాయి   b) ఆవాలు   c) పుచ్చకాయ   d) సొరకాయ

24. కింది వానిలో ద్విలింగ పుష్పం కానిది

    a) ఆవాలు   b) మందార   c) సొరకాయ   d) చిక్కుడు

a) Mustard b) Hibiscus c) Bottle gourd d) Beans

25. Multiple fission is seen in _________.

a) Leishmania b)Amoeba c) Paramecium d)Plasmodium

26. Asexual reproduction take place through budding in

A) Amoeba. B) Yeast. C) Plasmodium. D) Leishmania.

27. Which of the following is not a part of female reproductive system.

A) Ovary B) Uterus C) Vas deference D) Fallopian tube

28. The anther contains

A) Sepals B) Ovules C) Pistil D) Pollen grains.

29. Define Reproduction?

30. What is fertilization?

31. Name some Sexually Transmitted Diseases (STD)?

32. Give examples for binary fission.

33. Give example for Multiple fission.

34. Which organisms reproduce through regeneration?

35. Which hormone is secreted by Testes?

36. Observe the information given in the picture and find out, which part seed develops into the root system of the plant?




37. Which life process in Amoeba is depicted in the picture?



38. Which reproduction process in plasmodium is seen in the given picture?



39. What is the name of the plant given in the picture? How does the bud mention in the picture use full to that plant?



25. బహుధావిచ్ఛిత్తిని ప్రదర్శించునది

a) లీష్మానియా b) అమీబా c) పారామీషియం d) ప్లాస్మోడియం

26. మొగ్గ తొడగడం ద్వారా అలైంగిక ప్రత్యుత్పత్తి జరుపునది

a) అమీబా. b) ఈస్ట్ c) ప్లాస్మోడియం. d) లీష్మానియా.

27. కింది వాటిలో స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో భాగం కానిది

a) అండాశయం b) గర్భాశయం c) శుక్రవాహిక d) ఫాలోపియన్ నాళం.

28. పరాగకోశం వీటిని కలిగి ఉంటుంది

a) రక్షక పత్రాలు b) అండాలు c) అండకోశం d) పరాగ రేణువులు.

29. ప్రత్యుత్పత్తిని నిర్వచించండి?

30. ఫలదీకరణం అంటే ఏమిటి?

31. లైంగికంగా సంక్రమించే కొన్ని వ్యాధుల పేర్లను తెలపండి.

32. ద్విదావిచ్ఛిత్తికి ఉదాహరణలు ఇవ్వండి.

33. బహుదావిచ్ఛిత్తికి ఉదాహరణ ఇవ్వండి.

34. పునరుత్పత్తి ద్వారా ప్రత్యుత్పత్తి జరుపుకునే జీవులు ఏవి?

35. ముష్కాలు స్రవించే హార్మోన్ ఏది?

36. చిత్రంలో ఇచ్చిన సమాచారాన్ని గమనించి, మొక్కలోని వేరు వ్యవస్థగా అభివృద్ధి చెందే భాగం ఏమిటో కనుగొనండి?




37. క్రింద ఇవ్వబడిన చిత్రంలో అమీబాకు సంబంధించిన ఏ జీవక్రియ చూపబడింది?



38. క్రింద ఇవ్వబడిన చిత్రంలో ప్లాస్మోడియంలో ఏ ప్రత్యుత్పత్తి విధానం కనిపిస్తుంది?



39. చిత్రంలో చూపిన మొక్క పేరు ఏమిటి? చిత్రంలో పేర్కొన్న మొగ్గ ఆ మొక్కకు ఏ విధంగా ఉయోగపడుతుంది?



## LEVEL-2 : SHINING STAR

### 8 Marks Questions :

1. Explain the structure of flower with neat labeled diagram.
2. Explain the process of fertilization in flower.

### 4 Marks Questions :

3. How do you differentiate the Pollination from Fertilization.
4. Distinguish the role of Gamete and Zygote in sexual reproduction.
5. What is the importance of DNA copying in reproduction?
6. How do the modes of reproduction different in unicellular and multicellular organisms?
7. How does menstruation occur?
8. Ramu says that amoeba is immortal. Do you support him? Why? Why not? Justify your answer.
9. Why is vegetative propagation the only mode of reproduction in some plants ?
10. Reproduction provides the stability of a population. Justify.

### 2 Marks Questions :

11. Describe the changes that occur in flower after fertilisation.
12. What will happen to the egg cell if fertilization does not take place in animals ?
13. How does binary fission differ multiple fission?
14. How does the embryo obtain nourishment from the mother’s body?

### 1 Mark Questions :

15. What is the information source for making proteins?
16. Which germ-cell that is typically large in size and contains the food reserves?
17. Which germ-cell is typically smaller and can be motile?
18. Which parts of the flower contain the germ-cells?
19. The testes are located outside the abdominal cavity in the scrotum. Give reason.
20. What will happen if all organisms stop reproduction?
21. Tubectomy : FallopianTube :: __________ :Vasdeferens.
22. What is the life span of a human unfertilized egg ?
23. Where does fertilisation occur in the human beings?
24. Name the glands present in the male reproductive system.

## LEVEL-2 : SHINING STAR

### 8 Marks Questions :

1. పుష్పం యొక్క నిర్మాణాన్ని చక్కని పటంతో వివరించండి.
2. పుష్పంలో ఫలదీకరణ ప్రక్రియను వివరించండి.

### 4 Marks Questions :

3. పరాగసంపర్కం మరియు ఫలదీకరణం మధ్య తేడాలను వివరించండి?
4. లైంగిక ప్రత్యుత్పత్తిలో సంయోగబీజం (గామెట్) మరియు సంయుక్త బీజం (జైగోట్) పాత్రను గుర్తించండి.
5. ప్రత్యుత్పత్తిలో DNA నకలు యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
6. ఏకకణ మరియు బహుకణ జీవులలో ప్రత్యుత్పత్తి పద్ధతులు ఎలా విభిన్నంగా ఉంటాయి?
7. ఋతుస్రావం ఎలా జరుగుతుంది?
8. అమీబాకు మరణం లేదని రాము చెప్పాడు. మీరు అతనిని సమర్థిస్తారా? ఎందుకు? ఎందుకు కాదు? మీ సమాధానాన్ని సమర్థించండి.
9. కొన్ని రకాల మొక్కలలో శాఖీయ ప్రత్యుత్పత్తి మాత్రమే జరుగుతుంది. కారణం తెలపండి?
10. ప్రత్యుత్పత్తి ఒక జనాభాకు స్థిరత్వాన్ని అందిస్తుంది. ఈ వాక్యాన్ని సమర్థించండి.

### 2 Marks Questions :

11. ఫలదీకరణం తర్వాత పుష్పంలో జరిగే మార్పులను వివరించండి.
12. జంతువులలో ఫలదీకరణం జరగకపోతే అండకణానికి ఏమవుతుంది?
13. ద్విధావిచ్ఛిత్తి , బహుధావిచ్ఛిత్తి నుండి ఎలా భిన్నంగా ఉంటుంది?
14. పెరుగుతున్న పిండం తల్లి శరీరం నుండి ఎలా పోషణ పొందుతుంది ?

### 1 Marks Questions :

15. ప్రోటీన్ల తయారీకి సమాచార వనరు ఏమిటి?
16. పరిమాణంలో పెద్దదిగా ఉండి, ఆహార నిల్వలను కలిగి ఉండే బీజ కణం ఏది?
17. పరిమాణంలో చిన్నదిగా ఉండి, చలించగలిగే బీజ కణం ఏది?
18. పుష్పంలోని ఏ భాగాలు బీజ కణాలను కలిగి ఉంటాయి?
19. ముష్కాలు ఉదర కుహరం వెలుపల వృషణ కోశంలో ఉంటాయి. దీనికి గల కారణం ఏమిటి?
20. జీవులన్నీ ప్రత్యుత్పత్తిని ఆపివేస్తే ఏమవుతుంది?
21. ట్యూబెక్టమీ : ఫాలోపియన్ నాళం :: __________ : శుక్రవాహిక.
22. ఫలదీకరణం చెందని మానవ అండం యొక్క జీవిత కాలం ఎంత?
23. మానవులలో ఫలదీకరణం ఎక్కడ జరుగుతుంది?
24. పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఉండే గ్రంథుల పేర్లను తెలపండి.

# 8. HEREDITY

Marks : 10

## LEVEL-1 : RISING STAR

### 8 Marks Questions :

1. Explain Mendel's Monohybrid Cross experiment with the Punnett square.

(OR)

How do Mendel's experiments show that traits may be dominant or recessive?

2. Explain Sex Determination in human beings.

(OR)

How is the sex of the child determined?

### 2 Mark Questions :

3. What are the contrasting visible characters observed in the pea plant by Mendel?
4. Swapna wants to study dominant and recessive blood group traits. She collected the information of father's, mothers and childrens' blood group in a family. Is this information enough for her to determine the dominant blood group? Why?
5. Your school is conducting a Gender Equality campaign. As an active participant, how do you contribute to it?

### 1 Mark Questions :

6. What is Heredity?
7. Expand DNA.
8. Who is known as the Father of Genetics?
9. If trait A exists in 10% of a population of an asexually reproducing species and trait B exists in 60% of the same population. Which trait is likely to have arisen earlier?
10. Name two organisms in which sex determination is regulated by environmental causes.

(OR)

Give two examples in which sex determination is not genetic.

# 8. అనువంశికత

Marks : 10

## LEVEL-1 : RISING STAR

**8 Marks Questions :**

1. గళ్ళబోర్డ్ (పన్నెట్ స్క్వేర్) సహాయంతో మెండల్ ఏకసంకరణ ప్రయోగాన్ని వివరించండి.

(లేదా)

లక్షణాలు బహిర్గతమా లేదా అంతర్గతమా అని మెండల్ ప్రయోగాలు ఎలా చూపుతాయో వివరించండి?

2. మానవులలో లింగ నిర్ధారణను వివరించండి.

(లేదా)

శిశువు లింగం ఎలా నిర్ధారించబడుతుంది?

**2 Mark Questions :**

3. మెండల్ బఠానీ మొక్కలో పరిశీలించిన వ్యతిరేక దృశ్య లక్షణాంశాలు ఏమిటి?
4. స్వప్న ఒక కుటుంబంలోని తండ్రి, తల్లి మరియు పిల్లల రక్త వర్గాల సమాచారాన్ని సేకరించి బహిర్గత మరియు అంతర్గత రక్త వర్గ లక్షణాలను అధ్యయనం చేయాలనుకుంది. బహిర్గత రక్త వర్గాన్ని నిర్ణయించడానికి ఈ సమాచారం ఆమెకు సరిపోతుందా? ఎందుకు?
5. మీ పాఠశాలలో నిర్వహిస్తున్న లింగ సమానత్వం ప్రచార కార్యక్రమంలో మీరు ఒక చురుకైన భాగస్వామిగా మీ వంతు సహకారాన్ని ఎలా అందిస్తారు?

**1 Mark Questions :**

6. అనువంశికత అంటే ఏమిటి ?
7. DNAను విస్తరించండి.
8. జన్యుశాస్త్ర పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?
9. అలైంగిక ప్రత్యుత్పత్తిని జరిపే ఒక జీవి యొక్క జనాభాలో A లక్షణం 10% ఉండి, అదే జనాభాలో B లక్షణం 60% ఉంటే, ఏ లక్షణం ముందుగా ఉద్భవించి ఉండే అవకాశం ఉంది?
10. పర్యావరణంలోని కారకాల ద్వారా లింగ నిర్ధారణ జరిగే జీవులకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

(లేదా)

జన్యుపరంగా లింగ నిర్ధారణ జరుపని జీవులకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

11. Observe the following diagram and identify the monohybrid ratio.




LEVEL-2 : SHINING STAR

**8 Marks Questions :**

1. Explain Mendel's Dihybrid Cross experiment with the Punnett square.

(OR)

How do Mendel's experiments show that traits are inherited independently?

2. Explain how traits get expressed in organisms.

(OR)

Explain the role of genes in inheritance.

**2 Marks Questions :**

3. Ramu says all variations are useful. Krishna says only some variations are useful. Whom do you support? Why ?

**1 Marks Questions :**

4. What are variations?

11. క్రింది చిత్రాన్ని పరిశీలించి, ఏకసంకరణ నిష్పత్తిని గుర్తించండి.




## LEVEL-2 : SHINING STAR

**8 Marks Questions :**

1. గళ్ళబోర్డ్ (పన్నెట్ స్క్వేర్) సహాయంతో మెండల్ ద్విసంకరణ ప్రయోగాన్ని వివరించండి.

   (లేదా)

   లక్షణాలు స్వతంత్రంగా వంశపారంపర్యంగా వస్తాయని మెండల్ ప్రయోగాలు ఎలా నిరూపిస్తాయో తెలపండి.

2. జీవులలో లక్షణాలు ఎలా వ్యక్తమవుతాయో వివరించండి.

   (లేదా)

   అనువంశికతలో జన్యువుల పాత్రను వివరించండి.

**2 Marks Questions :**

3. రాము అన్ని వైవిధ్యాలు ఉపయోగకరమని అంటున్నాడు. కృష్ణ కొన్ని వైవిధ్యాలు మాత్రమే ఉపయోగకరమని అంటున్నాడు. మీరు ఎవరిని సమర్థిస్తారు? ఎందుకు ?

**1 Marks Questions :**

4. వైవిధ్యాలు అంటే ఏమిటి?

# 13. OUR ENVIRONMENT

Marks : 10

## LEVEL-1 : RISING STAR

**4 Marks Questions :**

1. Why is damage to the ozone layer a cause for concern? What steps are being taken to minimize this damage?
2. Write any four slogans on waste management.
3. Suggest any four environmental friendly practices to reduce plastic waste.“

**2 Marks Questions :**

4. What is the role of decomposers in an ecosystem?
5. What is bio magnification? Explain with an example.
6. What will happen if we kill all the primary consumers in an ecosystem?
7. Your school is conducting an awareness program on environmental protection. How would you participate in it?

**1 Mark Questions :**

8. Expand CFC.
9. How much energy is transferred from one trophic level to the next trophic level?
10. Which organisms represent producers and herbivores in the following food chain?

    Grass → Grasshopper → Frog → Snake → Eagle

## LEVEL-2 : SHINING STAR

**8 Marks Questions :**

1. Suggest some methods to reduce chemical pesticides in agriculture.
2. Which method is better in waste disposal – burning or composting? Justify your answer with proper reasons.

**2 Marks Questions :**

3. Predict the reason for food chains having only three or four trophic levels.
4. What happens if there are no decomposers in an ecosystem?
5. What would happen if predators/carnivores are removed from an ecosystem?
6. "Elimination of all the organisms in a trophic level adversely affects the entire food chain." Do you agree? Justify your answer.

**1 Marks Questions :**

7. What happens if all producers die in an ecosystem ?
8. What is the direction of energy flow in a food chain ?

# 13. మన పర్యావరణం

Marks : 10

## LEVEL-1 : RISING STAR

### 4 Marks Questions :

1. ఓజోన్ పొర దెబ్బతినడం ఎందుకు ఆందోళన కలిగిస్తుంది? ఈ నష్టాన్ని నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
2. వ్యర్థాల నిర్వహణపై ఏవైనా నాలుగు నినాదాలు రాయండి.
3. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడానికి పర్యావరణ అనుకూలమైన ఏవైనా నాలుగు పద్ధతులను సూచించండి.

### 2 Marks Questions :

4. ఆవరణ వ్యవస్థలో విచ్ఛిన్నకారుల పాత్ర ఏమిటి?
5. జైవిక వృద్ధీకరణ అనగా నేమి? ఒక ఉదాహరణతో వివరించండి.
6. ఆవరణ వ్యవస్థలో ప్రాథమిక వినియోగదారులన్నింటినీ చంపేస్తే ఏమి జరుగుతుంది?
7. మీ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడంలో మీరు మీ వంతు పాత్రను ఎలా పోషిస్తారు?

### 1 Mark Questions :

8. CFC ని విస్తరించండి.
9. ఒక పోషక స్థాయి నుండి తర్వాతి పోషక స్థాయికి ఎంత శక్తి బదిలీ అవుతుంది?
10. కింది ఆహారపు గొలుసులో ఉత్పత్తిదారులు మరియు శాకాహారులను సూచించే జీవులు ఏవి?

    గడ్డి → మిడత → కప్ప → పాము → గద్ద

## LEVEL-2 : SHINING STAR

### 4 Marks Questions :

